రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 107. జగదీశ్వరీ జయప్రదాయినీ

ప॥ జగదీశ్వరీ జయప్రదాయినీ

శుభముల నీయవే శాంకరీ ॥జగ॥

చ॥1 అఖిలజగములేలు ఆదిశక్తివి

ముగ్గురమ్మలకే మూలరూపిణివి

నీ చరణములే శరణము తల్లీ

కరుణించగదే కాత్యాయనీ ॥జగ॥

చ॥2 దురితములన్నీ దూరముచేయ

దారి చూపే దేవేరివి

ఇహపరమ్ముల కిలవేలుపువు

రక్షింపగదే దాక్షాయనీ ॥జగ॥